@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | శుక్రవారం 27, డిసెంబర్ 2024 | పేజీలు: 04





## మనమంతా కలిసి
# పనిచేద్దాం

## రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కండి

- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్ర పరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ మిగతా 2లో..

### శాంతిభద్రతల్లో రాజీ లేదు

- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

2



## ఆర్థిక సంస్కర్త
# కన్నుమూత

- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆరోగ్యం క్షీణించడంతో గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆరోగ్యం క్షీణించడంతో గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఈ క్రమంలోనే ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఒక ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో తెలిపారు. ఆయన మరణ వార్త తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్ను మూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ మిగతా 2లో..



## ప్రజా సంక్షేమానికి
# కట్టుబడి ఉన్నాం..

- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం
- పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేత మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



వివరాలు 02లో..




## శ్రీతేజ్ త్వరగా
# కోలుకోవాలి

- రేవతి అందరి మనసును కరిగేలా చేసింది
- సాయిరెడ్డి రాసిన ఆత్మహత్య లేఖలో ఉన్న తన సోదరులపై రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోరు?
- రేవంత్ రెడ్డి సోదరులను కనీసం పోలీస్ స్టేషన్‌కు కూడా పిలవరా?
- తొక్కిస లాటలో మరణించిన రేవతికి మా ప్రగాఢ సానుభూతి: హరీష్ రావు

వివరాలు 02లో..

# నో బెనిఫిట్ షోస్ టిక్కెట్ రేట్స్ హైక్

## తేల్చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని మిగతా 2లో..





## బీసీలు అంటే..
# లెక్క లేదా?

- బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి
- బీసీల హామీలు, కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదు?
- బీసీల సంక్షేమాన్ని గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వివరాలు 02లో..



## త్యాగాల ఫలితమే
# స్వాతంత్రం

- దేశ రక్షణ కోసం అనేక మంది ప్రాణాలు అర్పించారు
- సిక్కు గురుదేవుల వారి పిల్లల త్యాగాలను భవిష్యత్తు తరాలు గుర్తు చేసుకునే విధంగా ఉండాలి
- ఎంపీ ఈటల రాజేందర్

2

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..



(మొదటి పేజీ తరువాయి..)

ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృ ద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.

'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్నీ ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

## శాంతిభద్రతల్లో రాజీ లేదు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు.

## బీసీలంటే లెక్క లేదా?

హైదరాబాధ్, (నేటి ఫోకస్‌న్యూస్)డిసెంబర్ 26:

బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే బీజేపీ పార్టీకి లెక్కలేదా అని అడిగారు. గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదు ర్కొంటున్న సమ స్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్ధతిచ్చారని, కానీ కాం గ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నా.. బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీ కులగణన విష యంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే అభిప్రాయపడ్డారు.

## నో బెనిఫిట్ షోస్ టిక్కెట్ రేట్స్ హైక్

(మొదటి పేజీ తరువాయి..)

చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలో నూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్‌లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రబుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రి టీలదేనని అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచిం చారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు.

## త్యాగాల ఫలితమే స్వాతంత్రం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26: దేశ రక్షణ కోసం, ధర్మ రక్షణ కోసం, మన స్వేచ్ఛ కోసం వందల సంవత్సరాల క్రితం అనేక మంది ప్రాణాలు అర్పించారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు. వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. ఈ మేరకు ఇవాళ సికింద్రాబాద్ గురుద్వారాలో వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో ప్రసంగించారు. గురు గోవింద్ సింగ్ ఆయ న నలుగురు పిల్లలు యుద్ధంలో మరణించారని తెలిపారు. వారి బలి దానాల నుంచి మనకు ఈ స్వేచ్ఛ స్వతంత్రాలు వచ్చాయన్నారు. సిక్కు గురుదేవుల, వారి పిల్లల త్యాగాలను భవిష్యత్తు తరాలు గుర్తు చేసుకునే విధంగా ఉండాలని, స్ఫూర్తి పొందాలని భారత ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

## ఆర్థిక సంస్కర్త కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి..)

అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు. మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ. నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు. మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

### మన్మోహన్ సింగ్ జీవితం..

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న అవిభాజిత భారతదేశ పంజాబ్ ప్రావిన్స్ లో జన్మించారు. డాక్టర్ సింగ్ 1948లో పంజాబ్ యూనివర్సిటీ నుంచి మ్యాట్రిక్యులేషన్ పరీక్షలు పూర్తి చేశారు. ఆయన విద్యా ప్రయాణం పంజాబ్ నుంచి యూకేలోని కేమ్బ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో 1957లో ఆర్థికశాస్త్రంలో ఫస్ట్ క్లాస్ హానర్స్ డిగ్రీ పొందడం వరకు సాగింది. ఆ తర్వాత డాక్టర్ సింగ్ తర్వాత ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుండి 1962లో ఆర్థికశాస్త్రంలో డి.ఫిల్ (డాక్టర్ అఫ్ ఫిలోసోఫీ ) పొందారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక గొప్ప రచనలు చేశారు. ఆయన రచించిన "ఇండియాస్ ఎగ్‌స్పార్ట్ ట్రెండ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఫర్ సెల్ఫ్-స్టెయిన్డ్ గ్రోత్" (క్లారెండన్ ప్రెస్, ఆక్స్ఫర్డ్, 1964) అనే పుస్తకం భారతదేశ అంతర్గత దృష్టికోణంలోని వాణిజ్య విధానంపై ఒక ప్రారంభ విమర్శగా గుర్తించబడింది. తన అకాడమిక్ జీవితం పంజాబ్ యూనివర్సిటీ, ప్రతిష్టాత్మక డెల్హీ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్‌లో పని చేసిన సంవత్సరాలతో మరింత పటిష్టంగా తన ఆర్థిక నైపుణ్యాలను పెంచుకున్నారు. ఈ సంవత్సరాలలో ఆయన %ఖచీజూూణ% కార్యాలయంలో కొంత సమయం పనిచేశారు. 1987 నుండి 1990 వరకు జెనీవాలోని సౌత్ కమిషన్ కార్యదర్శిగా నియమితులయ్యారు. 1971లో డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత ప్రభుత్వంలో వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుగా చేరారు. తరువాత 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు, భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, ప్రధాన మంత్రికి సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. 1991 నుండి 1996 వరకు డాక్టర్ సింగ్ భారత దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన కాలం భారతదేశపు స్వతంత్ర ఆర్థిక చరిత్రలో ఒక కీలకమైన మలుపుగా మారింది. ఆ కాలంలో ఆర్థిక సంస్కరణల విధానాన్ని ప్రారంభించిన ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నిరాడంబర జీవితం గడుపుతున్నారు. ఆయన ప్రజా సేవా జీవితంలో పొందిన అనేక పురస్కారాలు, గౌరవాలు ఉన్నాయి. అందులో ప్రముఖమైనవి భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్ (1987), జవహర్లాల్ నెహ్రూ జయంతి శతాబ్ది పురస్కారం (1995), ఆసియా మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993-1994), యూరో మనీ అవార్డు ఫర్ ఫైనాన్స్ మినిస్టర్ ఆఫ్ ది ఇయర్ (1993), యూనివర్సిటీ ఆఫ్ కేమ్బ్రిడ్జ్ యొక్క ఆడమ్ స్మిత్ ప్రైజ్ (1956), సెంట్రల్ లండన్ లోని సెంట్ జాన్ కాలేజ్ ద్వారా ప్రదర్శనలో ప్రఖ్యాతి చెందిన రైట్ ప్రైజ్ (1955) ఉన్నాయి. అలాగే, పలు దేశాలు అత్యున్నత పురస్కారాలు కూడా అందుకున్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ సమావేశాలలో, అంతర్జాతీయ సంస్థలలో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించారు. 1993లో అంగీకరించిన కామన్వెల్త్ హెడ్స్ ఆఫ్ గవర్న్మెంట్ మీటింగ్ (సైప్రస్), 1993లో వియన్నాలో జరిగిన ప్రపంచ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్‌కు ఆయన నాయకత్వం వహించారు. పొలిటికల్ కెరీర్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్ 1991 నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 1998 నుండి 2004 వరకు ఆయన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2004 జనవరి ఎన్నికల తరువాత డాక్టర్ మన్మోహన్ సింగ్ 22 మే 2004న ప్రధాని పదవిని స్వీకరించారు. 2009 మే 22న రెండవసారి ప్రమాణం చేశారు.

## ప్రజా సంక్షేమానికి కట్టుబడిఉన్నాం..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మం త్రి, ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పెనుబల్లి మండల కేంద్రంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 29 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసి పెనుబల్లి, కల్లూరు మం డలాలకు చెందిన (105) మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు మొత్తం ఒక కోటి 5లక్షల 12వేల 180 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభు త్వంలో పేద ప్రజల కోసం ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు ఉపయో గపడే ఇతర పనులను సైతం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ సాకులు చెప్పకుం డా ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాలఅమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, రాష్ట్రంలోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ఇచ్చామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో 25 లక్షల 30 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే , గత ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు.

## శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలి!

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 26:

సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు. అనంతరం.. కుటుంబ సభ్యులకు ధై ర్యం చెప్పారు. హరీష్ రావు వెంట బీఆర్ఎస్ నేతల బృందం కూడా ఉంది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. దురదృష్టకరమైన ఘటనలో గాయపడిన శ్రీ తేజ్‌ను పార్టీ అధినేత కేసీఆర్ సూచనతో బీఆర్ఎస్ నేతలం పరామర్శించామని తెలిపారు. శ్రీ తేజ్ కోలుకుంటున్నాడు.. వైద్యానికి శ్రీతేజ్ స్పందిస్తున్నారని అన్నారు. శ్రీ తేజ్‌కు స్పర్శ కూడా మెరుగైందని డాక్టర్లు చెబుతున్నారన్నారు. భగవంతుడి దీవెనలతో శ్రీ తేజ్ కోలుకుని మళ్ళీ మామూలు మనిషిలా బయటకు రావాలని కోరుకుంటున్నామని హరీష్ రావు తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన రేవతికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తాను మరణిస్తున్నా.. కొడుకు శ్రీ తేజ్‌ను రక్షించుకోవడానికి రేవతి పడ్డ తపన మనం చూశామని చెప్పారు. రేవతి అందరి మనసును కరిగేలా చేసిందని హరీష్ రావు తెలిపారు. ఇక్కడ రాజకీయాలు మాట్లాడే సందర్భం కాదు.. ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ నెపాన్ని నెడుతున్నపుడు రాజకీయాలు మాట్లాడలేక ఉండని పరిస్థితి అని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్ ఘటన జరిగిన పది రోజులకు సీఎం, మంత్రులు స్పందించారని హరీష్ రావు అన్నారు. గురుకులాల్లో చనిపోతున్న పిల్లల కుటుంబాలను రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గురుకులాల పిల్లల మాతృమూర్తుల శోకాన్ని సీఎం ఎందుకు గుర్తించరు అని అన్నారు.

# దమ్మపేట మండలంలో మంత్రి విస్తృత పర్యటన

- సంక్రాంతి నుంచి ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తాం
- మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అశ్వారావుపేట నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే జారే ఆది నారాయణ నియోజకవర్గంలో విస్తృతంగా పర్య టించి దమ్మపేట మండలం నాచారం, గున్నేపల్లి గ్రామపంచాయతీలకు 40 లక్షల వ్యయంతో నిర్మిం చిన నూతన పంచాయతీ భవనాలను ప్రారం భిం చారు. దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో త్వర లో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇం డ్లకు సంబంధించిన మోడల్ హౌస్ నిర్మాణ పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 లక్షల 50



వేల ఇండ్లు ఈ సంక్రాంతి నుంచి ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభ్యర్థన మేరకు ఈ గిరిజన నియోజకవర్గానికి అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చటానికి ఆలోచన చేస్తున్నామన్నారు అదనంగా ఇండ్లు కేటాయించే విషయంలో ప్రభుత్వం నిర్ణ యం తీసుకుని తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థనకు అనుగుణంగా ఇండ్లు కేటాయించి ఏజెన్సీ ప్రాం తానికి లబ్ధి చేకూరుస్తామన్నారు అలాగే ఈ ఇంది రమ్మ ఇండ్ల కేటాయింపులో పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో పార్టీలు వర్గాలు రాజకీయాలతో సం బంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం చేస్తామన్నారు.

**దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి పొంగులేటి**

పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఆ రికార్డుల్లో పొందు పరిచిన అంశాలకు సంబంధించిన సమాచారం ఇంచార్జ్ ఎమ్మార్వో ని అడిగి తెలుసుకున్నారు ఆ రికార్డుల ఆధారంగా బాధితులకు ఫోన్ చేసి కార్యా లయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం, ముల కలపల్లి మండలం కొత్తూరు గ్రామాలలో నిర్మిం చబోయే హై లెవెల్ వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐదు మం డలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అశ్వారావుపేట నియోజకవర్గంలో అమాత్యుల విస్తృత పర్యటన

అశ్వరావుపేట, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాంరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో విస్తృతంగా పర్య టించి దమ్మపేట మండలం నాచారం, గున్నేపల్లి గ్రామపంచాయతీలకు 40 లక్షల వ్యయంతో నిర్మిం చిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభిం చారు.దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో త్వర లో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు ఈ సంక్రాంతి నుంచి ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించామని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ అభ్యర్థన మేరకు ఈ గిరిజన నియోజ కవర్గానికి అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించటానికి ఆలోచన చేస్తున్నామన్నారు అదనంగా ఇండ్లు కేటాయించే విషయంలో ప్రభు త్వం నిర్ణయం తీసుకుని తప్పకుండా ఎమ్మెల్యే గారి అభ్యర్థనకు అనుగుణంగా ఇండ్లు కేటాయించి ఏజెన్సీ ప్రాంతానికి లబ్ధి చేకూరుస్తామన్నారు . అలాగే ఈ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పథకా లు అందించే విషయంలో పార్టీలు వర్గాలు రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం చేస్తామన్నారు.దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శిం చిన మంత్రి పొంగులేటి పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దమ్మపేట ఎమ్మా ర్వో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సంద ర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఆ రికార్డుల్లో పొందుపరిచిన అంశాలకు సంబం



ధించిన సమాచారం ఇంచార్జ్ ఎమ్మార్వో ని అడిగి తెలుసుకున్నారు ఆ రికార్డుల ఆధారంగా బాధి తులకు ఫోన్ చేసి కార్యాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.అశ్వారావుపేట మండలం కేశప్పగూడెం, ములకలపల్లి మండలం కొత్తూరు గ్రామాలలో నిర్మించబోయే హై లెవెల్ వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో ఐదు మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ శ్రేణులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## నాపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వంపై ధర్మం గెలిచింది : ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్ : నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కోర్టు బయట ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.నాపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వంపై ధర్మం గెలిచింది. అధర్మం ఓడింది. కోర్టు నిబంధనలు తప్పకుండా పాటిస్తాను. నాకు అండగా నిలిచిన కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు గులాబీ పార్టీ శ్రేణులందరికీ కృతజ్ఞతలు. క్షణం, క్షణం ఈ కేసు వ్యవహారాలను పరిశీలిస్తూ, బెయిల్ కోసం కృషి చేసిన బీఆర్ఎస్ లీగల్ టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎర్రోళ్ల శ్రీని వాస్‌ను గురువారం మధ్యాహ్నం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. ఇరువైపులా వాదనలు విన్న అనంతరం శ్రీని వాస్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసిం ది. రూ. 5 వేల పూచీకత్తు, ఇద్దరి ష్యూరిటీలతో బెయిల్ మం జూరు చేసింది. విచారణకు సహకరించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు

హైదరాబాద్ : నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇరువైపులా వాదనలు విన్న అనంతరం శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. రూ. 5 వేల పూచీకత్తు, ఇద్దరి ష్యూరిటీలతో బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు కోర్టు ఆదే శాలు జారీ చేసింది.ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు నాంపల్లి కోర్టులో ఇవాళ మధ్యాహ్నం హాజరుపరిచిన సంగతి తెలిసిందే. పోలీసుల విధులను అడ్డు కున్నారని శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే శ్రీనివాస్‌ను మూడు సార్లు విచారణకు పిలి చామని, విచారణకు రాకపోవడంతోనే గురువారం ఉద యం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారుఉస్మానియా ఆస్పత్రి లో వైద్య పరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. శ్రీనివాస్‌ను కోర్టుకు తరలించే క్రమంలో పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ విద్యార్థి అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్న జిల్లా క్రీడాకారులు

- జెండా ఊపి ప్రారంభించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు..

కొత్తగూడెం, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి వివిధ క్రీడలలో పాల్గొనేందుకు క్రీడాకారులు గురువారం బస్సుల్లో బయ లుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం శాసన సభ్యు లు కూనంనేని సాంబశివరావు క్రీడాకారులకు టీషర్ట్స్ మరియు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వచ్చిన అవకాశాన్ని సద్విని యోగపరచుకోవాలని చెప్పారు. లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లి జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో నేలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా క్రీడా శాఖ



అధికారి పరంధామ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యుగం ధర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# తెలంగాణలో ఇవాళ, రేపు మోస్తరు వర్షాలు..!

- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శు క్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ, వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే ఐదు రోజుల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఈ ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇక నిన్న మొన్న కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో కూడా నిన్న ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిశాయి. చల్లని గాలులు వీస్తుం




డడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు.పశ్చిమ మధ్య నైరుతి బంగా ళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని ఏపీ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావం కారణంగా రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పలు చోట్లు వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్లు భారీ వర్షాలు కురిస్తాయని తెలిపింది. ఈ సమయంలో సముద్రం తీరం వెంబడి గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సూ చించింది. చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దని మత్స్యకారులను ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక విశాఖపట్నం, కాకినాడ , నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని స్పష్టం చేసింది.



## ఇంత నిర్లక్ష్యమా..?

### ఇంకా విడుదల కాని టెట్ హాల్ టికెట్స్..!

హైదరాబాద్ : నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) 2024కు సంబంధించి ఇంకా హాల్ టికెట్స్ విడుదల కాలేదు. షెడ్యూల్ ప్రకారం గురువారం (డిసెంబర్ 26) టెట్ హాల్ టికెట్స్ విడుదల చేయాలి. ఇప్పటికే ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల అయింది. జనవరి 2వ తేదీ నుంచి టెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అంటే ఎగ్జామ్స్‌కు వారం రోజుల వ్యవధి మాత్రమే ఉంది. కాబట్టి వారం రోజుల ముందే హాల్ టికెట్స్ విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో టెట్ హాల్ టికెట్స్ కోసం అభ్యర్థులు గురువారం ఉదయం నుంచి ఎదురు చూస్తున్నారు. రాత్రి 7:30 దాటినా కూడా హాల్ టికెట్స్ విడుదల చేయకపోవడంతో విద్యాశాఖపై టెట్ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మరి ఎందుకీ ఆగ్రహం..!**

టెట్ అభ్యర్థుల్లో ఎందుకు ఆగ్రహం వ్యక్తం అవుతుందంటే.. గత అను భావాలు, పరిణామాలు దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులపై మండిపడుతున్నారు. తాము ఆప్షన్ ఇచ్చిన ప్రకారం కాకుండా ఎక్కడో పరీక్షా కేంద్రాలు కేటాయించడమే. స్వస్థలాలను పరిగణనలోకి తీసుకో కుండా.. ఎక్కడో సుదూర ప్రాంతాల్లో సెంటర్లు కేటాయించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు అభ్యర్థులు పేర్కొన్నారు. వారం రోజుల ముందే తమ పరీక్ష కేంద్రం ఏదో తెలిస్తే.. తగు జాగ్రత్తలు తీసుకుంటామని, మానసికంగా సిద్ధమై పరీక్షలకు ప్రిపేరవుతామని వాపోతున్నారు. తమ జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలో సెంటర్లు కేటాయిస్తే.. అక్కడ ఉండేందుకు ఏర్పాట్లు కూడా చేసుకోవాల్సిన అవస రం ఉందని బాధిత అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి.. వీలైనంత త్వరగా హాల్ టికెట్లు విడుదల చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.



## శబరిమల ప్రత్యేక రైళ్లు రద్దు..

### దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన

హైదరాబాద్ : నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రత్యేక రైళ్లల్లో కొన్నింటిని రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. కొన్ని సర్వీసులకు ఇప్పటి వరకు ఎలాంటి బుకింగ్స్ చేసుకోలేదని, రద్దీ లేకపోవడం కారణంగానే కొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు.

**రద్దు అయిన ప్రత్యేక రైళ్లు ఇవే..**

జనవరి 24న వెళ్లాల్సిన మౌలాలి, కొట్టాయం(07167), జనవరి 25న కొట్టాయం మౌలాలి(07168), మౌలాలి కొల్లాం(07171), జనవరి 27న కొల్లాం మౌలాలి(07172), జనవరి 26న కాచిగూడ కొట్టా యం(07169), జనవరి 27న కొట్టాయం కాచిగూడ(07170), నర్సా పూర్ కొల్లాం(07157), జనవరి 29న కొల్లాం నర్సాపూర్ (071 58), జనవరి 28న హైదరాబాద్ కొట్టాయం(07065) ప్రత్యేక రైళ్లను రద్దు చేశారు.వీటితో ఇతర శబరిమల ప్రత్యేక రైళ్లు.. జనవరి 29న కొట్టాయం సికింద్రాబాద్(07066), జనవరి 31న మౌలాలి కొట్టా యం(07167), ఫిబ్రవరి 1న కొట్టాయం మౌలాలి(07168), జనవరి 24న సిర్పూర్ కాగజ్‌నగర్(07161), జనవరి 26న కొల్లాం సిర్పూర్ కాగజ్‌నగర్(07162) రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు.



## నిమ్స్‌లో మాజీ ఎంపీ మందా జగన్నాథంను పరామర్శించిన హరీశ్‌రావు

హైదరాబాద్ : నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్ 26

నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు హరీశ్‌రావు. అనంతరం జగన్నాథం ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి హరీశ్‌రావు తెలుసుకున్నారు.మందా జగన్నాథంను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు.రెండు రోజుల క్రితం గుండెపోటుకు గురైన జగన్నాథంను ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించిన సంగతి తెలిసిందే. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై మళ్లీ విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

# తెలుసు సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం : దిల్‌రాజ్

టాలీవుడ్ సినీ ప్రముఖులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అనంతరం ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచస్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ భేటీ జరిగినట్లు ఆయన తెలిపాడు. హైదరాబాద్‌ను ఇంటర్‌నేషనల్ ఫిలిం హబ్‌గా మార్చడానికి కృషి చేస్తాం. తెలంగాణ సామాజిక కార్యక్రామల్లో ఫిలిం ఇండస్ట్రీ నుంచి సహకారం ఉండాలని ప్రభుత్వం కోరింది. డ్రగ్స్, గంజాయి లాంటి ఆవగాహన కార్యక్రమాల్లో ఇకనుంచి నటీనటులు పాల్గోంటారు. బెనిఫిట్ షో, టికెట్ల రేట్ల పెంపు అంశం అనేది చాలా చిన్న విషయం. ఆ రెండింటికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొన్ని ఘటనల వలన ప్రభుత్వానికి సినీ పరిశ్రమకు గ్యాప్ వచ్చినట్లు ప్రచారం జరిగింది అది నిజం కాదు. టాలీవుడ్ అభివృద్ధిపై 15 రోజుల్లో నివేదిక ఇస్తాం అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.



# సీఎంను సత్కరించిన అక్కినేని నాగార్జున

## చాలా రోజుల తరువాత కలిసిన ఇద్దరు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖుల భేటీకి సంబంధించి ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చడంతో పాటు తన ఫ్యామిలీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కొన్నిరోజులుగా కోపంగా ఉన్న అగ్ర నటుడు నాగార్జున నేడు రేవంత్ రెడ్డితో భేటీ అయ్యాడు. మెగాస్టార్ చిరంజీవి ఈ సమావేశానికి దూరంగా ఉంటే.. నాగార్జున హాజరవడం ఆసక్తి రేపుతోంది. అయితే నాగార్జున రావాడమే కాకుండా రేవంత్ రెడ్డిన శాలువతో సత్కరించాడు. దీంతో ఎన్ కన్వెన్షన్ వివాదంకు సంబంధించి నాగార్జున సైలెంట్ అయ్యాడా అని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అక్కినేని ఫ్యామిలీని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగార్జున వెళ్లి కలవడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ భేటీలో ఇండస్ట్రీకి సంబంధించి నాగార్జున పలు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తుంది. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్ ఉండాలని.. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటీవ్స్ ఇస్తేనే పరిశ్రమ ఎదుగుతుందని.. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావలన్నది మా కోరిక అని నాగార్జున తెలిపినట్లు సమాచారం. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల్చివేసిన విషయం తెలిసిందే. హైడ్రా కూల్చివేతలో భాగంగా.. చెరువును కబ్జా చేశారంటూ నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చారు. అయితే దీనిపై నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసు కూడా వేశారు. అలాగే దీనిపై మాట్లాడుతూ.. నేను ఏ చెరువును ఆక్రమించి కట్టలేదు. ఈ విషయంలో న్యాయం దొరికేవరకు పోరాడతాను అంటూ నాగార్జున ప్రకటించాడు.

# ఈ ఏడాదిలో సినీ ఇండస్ట్రీలో విషాదాలు

## చనిపోయిన వారిలో ప్రముఖులు

సంవత్సరం భారతీయ సినీ ఇండస్ట్రీలో పలు విషాదాలు నింపిన విషయం తెలిసిందే. సంగీత దిగ్గజం జాకీర్ హుస్సేన్‌తో పాటు, ప్రజా గాయకుడు గద్దర్, దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనెగల్ వంటి ప్రముఖులు కాలం చేశారు. అయితే ఈ ఏడాది మరణించిన సినీ ప్రముఖులు ఎవరెవరో అనేది ఒకసారి చూసుకుంటే.!

దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనెగల్ కూడా.. ఈ ఏడాది మరణించిన ప్రముఖులలో ఒకడు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ డిసెంబర్ 23న సాయంత్రం ముంబైలోని వోడ్‌హర్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. ఈనాడు సంస్థల అధినేత, మీడియా మొగల్ రామోజీరావు మరణించారు. జూన్ 07న రాత్రి రామోజీ రావు అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున జూన్ 08న 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు.

1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73) ఈ నెలలోనే కన్నుమూశారు. హృద్రోగ సంబంధ సమస్యలతో రెండు వారాలుగా ఆయన అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అయితే డిసెంబర్ 15న అతడి పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చగా తుదిశ్వాస విడిచాడు. భారత శాస్త్రీయ సంగీతంలో జాకీర్ తనదైన ముద్ర వేశారు. తండ్రి వద్దనే సంగీతాన్ని అభ్యసించి ఏడేండ్ల వయసులోనే ఆయన కచేరీలలో తబలా వాయించే వారు. ముంబైలో గ్రాడ్యుయేషన్, జాకీర్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టోరల్ డిగ్రీని పూర్తి చేశారు. ఆరు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో హుస్సేన్ ప్రతిష్టాత్మకమైన ఐదు గ్రామీ అవార్డులు గెల్చుకున్నారు. పలు భారత, అంతర్జాతీయ కళాకారులతో ఆయన ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు పొందారు. 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కు ఆహ్వానం పొందిన తొలి భారతీయ సంగీతకారుడు హుస్సేనే. ఆయన సేవలకు భారత ప్రభుత్వం1988లో పద్మశ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించింది. ప్రజా గాయకుడు, రచయిత, యుద్ధనౌక గద్దర్(74) ఈ ఏడాది ఆగస్టులో కన్నుమూశారు. అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ ఆగస్టు 6 న తుదిశ్వాస విడిచారు. ప్రజా గాయకుడిగా, రచయితగా, యుద్ధనౌకగా అందరికీ సుపరిచితమైన గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ప్రాణం పోసిన యోధుడు గద్దర్. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చెబుతూ 'అమ్మా తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద.. నడుస్తున్న కాలమా' పాటలతో ఎంతోమందికి స్ఫూర్తి నింపారు. స్వగ్రామానికి వెళ్లి తిరిగొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్‌లో పవిత్ర జయరాం బంధువు ఆపేక్ష, డ్రైవర్ శ్రీకాంత్, సహ నటుడు చంద్రకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే పవిత్ర చనిపోయిన కొన్నిరోజులకే సహ నటుడు చంద్రకాంత్ సుసైడ్ చేసుకొని చనిపోయాడు. ఇంకా మొగిలయ్య, తమిళనటుడు డేనియల్, దర్శకుడు సూర్యకిరణ్, ఉస్తాద్ రసీద్‌ఖాన్,రితురాజ్‌సింగ్, పంకజ్ ఉదాస్, దంగల్ నటి సుహానీ భట్నాగర్, గాయని శారదా సిన్హా, పవిత్ర జయరామ్ తదితరులు మృతి చెందారు.

# ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి



సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరి ంచిందట. అయితే ఈ వార్తలో వాస్తవ మేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

# క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని ట్రెండీ స్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన–దర్శకత్వం: శైలేష్ కొలను.

# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు

### నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్

జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

# నిర్దోషిగా బయటకు వస్తా : జానిమాస్టర్

లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.

